# మాజీ వీసీ లింగమూర్తి పార్థివదేహానికి నివాళులు

అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ లింగమూర్తి అనారోగ్యంతో మరణించగా హనుమకొండ భీమారం బ్యాంక్ కాలనీ లోని వారి నివాసానికి వెళ్లి లింగమూర్తి పార్థివదేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుల మాలాలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లింగమూర్తి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట పలువురు కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 16 మార్చి, 2026 | పేజీలు : 06


# కాజీపేట రైల్వే డివిజన్‌ను వెంటనే ప్రకటించాలి

చైర్మన్ మాజీ ప్రొఫెసర్ కోదండరామ్

**ప్రజాపక్షం/కాజీపేట :** కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ)లో భూ నిర్వాసితులు, స్థానికులకు, రైల్వే అర్ట్ అప్రెంటిషిప్ శిక్షణ పొందిన వారికి 80 శాతం ఉద్యోగ వాటా ఇవ్వవల్సిందే నని, అన్ని అర్హతలు ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ను రైల్వే డివిజన్ ను వెంటనే ప్రకటించాలని, లేకుంటే మరో ఐక్య పోరాటాలు చేసి హక్కులను సాధించుకుంటామని పలువురు వక్తలు వెల్లడించారు. అయోధ్యపురంలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రవేశద్వారం ముందు ఆదివారం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (ఆర్ఎంయూ) లో భూనిర్వాసితులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో మహా నిరసన దీక్ష కార్యక్రమం జరిగింది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టర్ కోసం 1978లో ఉద్యమం చేపట్టిన కామ్రేడ్ బి ఆర్ భగవాన్ దాస్, కాళిదాస్ చిత్ర పటాలకు పలువురు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ దీక్షలో కూర్చున్న అయోధ్యపురం భూ నిర్వాసితులు, స్థానిక యువతీ, యువతకు పలువురు పూలమాలలు వేశారు. అనంతరం తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ జేఏసీ చైర్మన్ మాజీ ప్రొఫెసర్ కొదండరామ్. మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ముచ్చర్ల పృథ్వీరాజ్, రైల్వే మూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు కాలువ శ్రీనివాస్, డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్, సిపిఎం జిల్లా నాయకులు చుక్కయ్య, సీపీఐ ఎంఎల్ నాయకులు నున్నా అప్పారావు, న్యాయవాది గుడిమల్ల రవికుమార్, ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు మంద కుమార్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, రైల్వే రిటైర్డ్ పెన్షనర్స్ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి యుగేందర్, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు మన్నె బాబురావు, కార్పొరేటర్లు ఆవాల రాధిక రెడ్డి, జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, పలువురు వక్తలు వేర్వేరుగా మాట్లాడుతూ ప్రాంత ప్రజల యాభై ఏళ్ల ఆకాంక్ష, ప్రజల పోరాటాలు, రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల ఫలితంగానే కేంద్రం దిగివచ్చి కాజీపేటకు వందేభారత్ రైలు బోగీలు తయారు చేసే రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుందని వారు గుర్తు చేశారు. ఈ విజయానికి రైల్వే జేఏసీ అందరిని కలుపుకున్న తీరు ఐక్యతకు నిదర్శంగా పేర్కొన్నారు. గతంలో కాజీపేటకు మంజూరైన రైల్వే వ్యాగన్ మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణంకు గత ప్రభుత్వాలు రైతులను ఇంటికి ఒకరికి ఉద్యోగం ఇపిస్తామని ఒప్పించి, ఆ భూమిని తీసుకుని రైల్వేకు అప్పగించడం జరిగిందన్నారు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం చివరి దశకు చేరుకున్న భూ నిర్వాసితులకు కేంద్ర ప్రభుత్వం, రైల్వేశాఖ నుంచివారు గుర్తు చేశారు. తెలంగాణ రైల్వే జేఏసీ భూనిర్వాసితులకు, స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కోసం మహా నిరసన దీక్ష చేపట్టడం అభినంద నీయమన్నారు. తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో



భూనిర్వాసితులు, స్థానికులకు ఉద్యోగాలు, కాజీపేట రైల్వే డివిజన్ సాధించడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. మహా నిరసన దీక్షలో వక్తలందరు భవిష్యత్తో తెలంగాణ రైల్వే జేఏసీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి, గద్దం అశోక్, మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు, మెట్టుగుట్ట దేవాలయ చైర్మన్ పైడిపాల రఘు, సాంబయ్య, తూర్పాటి సీతారాం, నాయిని సదానందం, ఎస్ కె జానీ, సంతోష్ కుమార్, తదితరులతో పాటుగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సిఐటీయు, సిపిఐ, ఎంసీపిఐ, టీటీయు, అంబేద్కర్ సంఘం, మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక ఎఐఎఫ్టీఎస్, ఎఐడీడబ్ల్యు, టీటీయు, రైల్వే మూర్, సంఘ్, ఓబీసీ సంఘాల నాయకులు, తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు దేవులపల్లి రాఘవేందర్, అనుమాల శ్రీనివాస్, కృష్ణమూర్తి, వాయిలాల తిరుపతి, వేద ప్రకాష్, మహేష్లతో పాటుగా అయోధ్యపురం గ్రామ భూనిర్వాసితులు, యువతీ, యువకులు, వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి స్టాల్ తొలగింపు

# ఆపాలని ఎంపికి వినతి

**ప్రజాపక్షం/జనగామ:** జనగామలోని కలెక్టరేట్ భవనం గోడకు ఆనుకొని గత కలెక్టర్ ప్రారంభించిన ఇందిరా మహిళా శక్త స్టాల్స్ తొలగింపును ఆపాలని బాధితులు భువనగిరి ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సిపిఎం నాయకులు బూడిద గోపి, ధర్మబిక్షం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్టాల్ నిర్వాకులు పాలమాకుల చిన్న మంజుల, పొత్కనూరి విజయలక్ష్మి లు ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కోటి మందిని కోటీశ్వరుల్ని చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళాశక్తి స్టాల్ మంజూరు చేయగా జనగామ కలెక్టరేట్ భవంం మూలకు స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని గత కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ప్రారంభించారని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురువుతన్నా ఉపాధి పొందుతున్నామని ప్రస్తుత కలెక్టర్ స్టాల్స్ తొలగించాలని ఆదేశించడంతో మున్సిపల్, పోలీస్ సిబ్బంది గత నాలుగైదు రోజులుగా తరలించేందుకు యత్నిస్తున్నారన్నారు. స్టాల్స్ తరలించడం వలన తాము ఉపాధి కోల్పోవడంతో పాటు బ్యాంక్ నుండి తీసుకున్న అప్పు కూడా చెల్లించడం ఇబ్బందిగా మారుతుందన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి నిలిపివేయాలని కోరారు. ఎంపి చామల కిరన్‌కుమార్‌రెడ్డి వెంటనే కలెక్టర్‌తో ఫోన్ మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.



# ధర్నాను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నేటి ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ కార్యవర్గ సభ్యులు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ నేడు రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని, ఆ యుద్ధంతో గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి సమ్మయ్య, నాయకులు సూర్నిషా, పెద్ద రాములు, బుచ్చయ్య, అజయ్, యాదగిరి, విష్ణు, పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో కంపు కొడుతున్న మరుగుదొడ్లు

**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వాటర్ సక్రమంగా లేక మరుగుదొడ్లు కంపు దుర్వాసనతో కంపు కొడుతున్నాయి. 99వ రోజు ప్రణాళిక కార్యక్రమంలో భాగగా గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి పరిశుభ్రత పనులు చేపడుతున్నారు. కానీ ముఖ్యంగా కలెక్టర్ కార్యాలయంలోనే మరుగుదొడ్లు కంపు వాసనతో దర్శనమిచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు అంటున్నారు. కార్యాలయంలోనే పరిశుభ్రత లేదు కాని గ్రామాల పరిశుభ్రత ఎలా చేస్తారని ప్రజలు వాపోతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని ఎలాంటి చెత్త చెదారం లేకుండా ఇంటి చుట్టుప్రక్కల వీధులలో సైడ్ డ్రైనేజీలలో ఎలాంటి చెత్త చెదారం చూడాలని అధికారులకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ఉన్న ఆఫీసులలో చుట్టుప్రక్కల చెత్తాచెదారం మరుగుదొడ్ల వాసన ఉంటుంది. వీటిని పరిశుభ్రత ముందుంగా చేయండి ప్రజలు అంటున్నారు.

## విరిగిన విద్యుత్ స్తంభం పట్టించుకోని విద్యుత్ అధికారులు

**ప్రజాపక్షం/నర్సింహులపేటః** మండల కేంద్రలోని గాంధీ బజారులో విద్యుత్ స్తంభం విరిగి ప్రమాదకరంగా ఉంది. మూడు నెలల క్రితం విద్యుత్ స్తంభం కింది భాగంలో విరిగి చీలిక రాగా దాని స్థానంలో నాటడానికి కొత్త స్తంభం సైతం తెచ్చి రోజులు గడిచిపోయాయి. దీనికి తోడు కొత్త స్తంభం నాటడానికి గుంతను గ్రామ పంచాయితీ చేత తీయించారు. ఇప్పుడు ఆ గుంత కూడా ప్రమాదకరంగా మారింది. అటువైపు చిన్న పిల్లలు, వృద్దులు తిరుగుతూ ఉంటారు ఈ క్రమంలో గుంతలో పడితే ఆసుపత్రి పాలు కావల్సిందేనని గాంధీ బజారు వాసులు ఆరోపిస్తున్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు పలు మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి కొత్త స్తంభాన్ని త్వరగా వేయాలని గాంధీ బజారు కాలనీవాసులు కోరుతున్నారు.

## 29న చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/జనగామ:** ఒగ్గు సామ్రాట్ డాక్టర్ చుక్కా సత్తయ్య 91వ జయంతి సందర్భంగా ఈ నెల 29న జనగామలో ఆయన విగ్రహానికి ఆవిష్కరించనున్నట్లు బిసి సంఘం ఛైర్మన్ సేవెల్ల సంపత్, ఉత్సవ కమిటి ఛైర్మన్, కురుమ సంఘం అద్యక్షులు కంచె రాములు తెలిపారు. ఆదివారం జనగామలోని కురుమ సంఘం కార్యాలయంలో జాయ మల్లేష్ అధ్యక్షతన ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చేవెల్లి సంపత్, కంచె రాములు మాట్లాడుతూ చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో సంబండ జ్ఞానపద కళాకారులను ఆహ్వానించాలన్నారు. ఒగ్గు కళల్ని ఎక్కడితో తీసుకెల్లిన వ్యక్త చుక్కా సత్తయ్య అని కొనియాడారు. ఒగ్గు కళకు వన్నెతెచ్చిన చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరణ ఎంతో ఘనంగా నిర్వయించాలన్నారు. ఆయన ఒక్కడికే ఒగ్గు కళను పరిమితం చేయకుంఅ వేలాది మంది శిష్యులను తయారు చేసిన వ్యక్త సత్తయ్య అని అన్నారు. విగ్రహావిష్కరణకు బహుజనులు అందరిని ఆహ్వానించాలని తీర్మాణించారు. ఈ సమావేశంలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు బాల్దె మల్లేశం, ఒగ్గుబీర్ల కళాకారులు సంక్షేమ సంఘం అద్యోగులు బండి వీరస్వామి, రాష్ట్ర సలహాదారులు చౌదరపల్లి రోషయ్య, కురుమ సంఘం నాయకులు పాశం శ్రీశైలం, జూకంటి శ్రీశైలం పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయాల నివారణకు
# ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాలు

**ప్రజాపక్షం/ములుగు:** ప్రకృతి విపత్తులైన భారీ వర్షాలు, ఈదురుగాలులు, సాంకేతిక కారణాల వలన విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందించేందుకు ములుగు సర్కిల్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని ఏ ఆనందం సూపరింటిండెంట్ ఇంజనీర్ తలిపారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలో ఒక ఈఆర్‌టి వాహనాన్ని, మూడు టీంలను కూడా వినియోగిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా సబ్ డివిజన్ స్థాయిలో నాలుగు వాహనాలను సిద్దంగా ఉంచి అత్యవసర పరిస్థితుల్లో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వాహనాల్లో విద్యుత్ లైన్ల మరమ్మత్తులకు అవసరమైన కండక్టర్లు, ఇన్సులేటర్లు, కేబుల్స్, టూల్స్ తదితర మెటీరియల్ ముందుగానే అందుబాటులో ఏర్పాటు చేసుకొని, వాహనాలకు జిపిఆర్ఎస్ ఏర్పాటు చేయడంతో సమస్య ఏర్పడిన ప్రాంతానికి బృందాన్ని వెంటనే పంపించి వేగంగా సమస్యను పరిష్కరిస్తున్నామని ఎస్ఈ వివరించారు. ఈ ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాల ద్వారా హఠాత్తుగా సంభవించే సమస్యలను పరిష్కరించడంలో ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు. ఈ ఆర్టీ వాహనాలపై 1912 అని టోల్‌ఫ్రీ నెంబర్ ముద్రించి కూడా ఉంటుందని, ఎటువంటి సమస్యలకైనా 1912 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. 24/7ఈ టోల్ ఫ్రీ నంబర్ పనిచేస్తుందని వివరించారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించి వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించడంలో సంస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తోందని ఎస్ఈ వెల్లడించారు.

## ఢిల్లీ వెళ్లిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మంత్రివర్యులు అదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పిలుపు మేరకు బీజేపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఉదయం ఢీల్లీకి బయలుదేరారు ఈ కార్యక్రమం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్‌ఖాన్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది ఈ సందర్భంగా గోవిందరావుపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి వెంకటాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ యాదవ్ తాడ్వాయి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కన్నయ్యగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోటా నాగేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ అరుణ్ లాల్ ప్రాంజల్ తాడ్వాయి వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురుకోళ్ల తిరుపతి ఆత్మడైరక్టర్ మరి నరేష్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గొంది కిరణ్ మేకల రాజేష్ ఢీల్లీకి బయలుదేరినట్లు తెలిపారు బీజేపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగనున్న ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ తరుపున భారీగా పాల్గొననున్నట్లు నాయకులు వెల్లడించారు.

## పేకాట శిబిరాలపై పోలీసుల దాడులు



**ప్రజాపక్షం/ములుగుః** జంగాలపల్లి, బంజరుపల్లి గ్రామాలలో రెండు వేర్వేరు ప్రదేశాలలో ములుగు 2వ ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పేకాట శిభిరాలపై ఆదివారం దాడులు నిర్వహించారు. బంజారుపల్లి శివారు ప్రాంతంలో 5 మందిని అరెస్టు చేసి రూ.3వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా జంగాలపల్లి శివారు ప్రాంతంలో ఇద్దరుతో పాటు రూ.1520 నగదు స్వాధీనం చేసుకోగా నలుగురు పారిపోయారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ జూదం అనే వ్యసనానికి గురై యువత అప్పుల పాలై ఆత్మహత్యలకు, కుటుంబాలలో కలహాలకు కారణం అవుతుందని, జూదం, గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత వ్యసనాలకు అలవాటైన వారందరని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఎస్‌హెచ్‌ఓ ఉపేందర్‌రావు హెచ్చరించారు. అదేవిధంగా జూదం ఆడడం, గంజాయి తాగే వారి సమాచారం అందించిన వారికి తగిన పారితోషికంతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి




**ప్రజాపక్షం/తొర్రూరు :** ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానా పాషా, మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దిన్, సహాయ కార్యదర్శులు మహమ్మద్ యాకూబ్ పాషా, సయ్యద్ చాంద్ పాషా, మున్సిపల్ మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ జలీల్, కమిటీ సభ్యులు మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ అమీనుల్ ఇస్లాం, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగులకు వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలోని పంచాయతి ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయితి కార్యదర్శులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కారోబార్లు, సపాయిలు, ఎలక్ట్రీషియన్లు, వాటర్‌మెన్లకు బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలీంపూర్‌లో వైద్య శిబిరాన్ని పరిశీలించి ఎంపీడీవో మమతాభాయ్ మాట్లాతూ గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే అది పంచాయితి సిబ్బందితోనే సాధ్యమన్నారు. వారంతా ఆరోగ్యంగా ఉంటేనే గ్రామ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాగలక్ష్మి, ఫిరోజ్, భాస్కర్‌రెడ్డి, రవి, రాధ, సందీప్, విజయ్, చంద్రకళ, స్వర్ణలత, వినోద్‌కుమార్, వెంకటేష్, రాజు, ఆజాం, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని కొత్తవాడ ఎస్సీ కాలనీకి చెందిన ఎర్ర మల్లయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స తీసుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, అదే కాలనీకి చెందిన ఇటుకల విజయ్ కూడా ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా వారిని వేర్వేరేగా వారి ఇండ్లకు వెళ్లి సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట వార్డు సభ్యులు నరసయ్య, శ్రీనివాస్, నాయకులు ఐలయ్య, బిక్షమయ్య, ముత్తయ్య, చంద్రయ్య, యాదగిరి, అశోక్, ఎల్లయ్య, కొండయ్య, అంజయ్య, బాబు, బిక్షం, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని చౌడారం గ్రామంలోని గ్రామ పంచాయితి సిబ్బందికి వారు చేసిన సేవలను గుర్తించి సన్మానం చేయడం జరిగింది. ప్రభుత్వం చేపట్టే ప్రజా కార్యక్రమాలను గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు అన్ని విషయాలను తెలియజేస్తున్న సిబ్బందిని గౌరవించుకోవడం మన బాధ్యత కావున సిబ్బందిని సన్మానించడం జరిగిందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యాసారపు ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపిటీసీ సిద్దయ్యగౌడ్, కార్యదర్శి కోమలత, వార్డు సభ్యులు నాగయ్య, పరుశరాములు, జగదీశ్వరి, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కూనూరు లక్ష్మి, రాములు గౌడ్ దంపతుల కుమార్తె నిఖిత రోహిత్‌గౌడ్ వివాహానికి రామవరం గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నూతన దంపతులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధువులు, నాయకులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు.

## సఫాయి కార్మికులకు సన్మానం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితిలో పనిచేస్తున్న సఫాయి కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో సఫాయి కార్మికులు కృషి చేస్తున్నారన్నారు. సఫాయి కార్మికులకు చేతులకు రక్షణగా ఉపయోగపడే పీపీఈ కిట్లు, సబ్బులు, అవసరమైన వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిరణ్, పంచాయితి కార్యదర్శి రుబీనా, వార్డు సభ్యులు నరేష్, కవిత, దస్తగిరి, కళ్యాణి, స్వప్న, సునీల్, హనుమంతరావు, శ్రీకాంత్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యను మాతృభాషలో అమలు చేయాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** మాతృభాషలోనే ప్రాథమిక విద్యను అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక, ప్రాథమిక విద్య జాతీయ విద్యా విధానం సూచించిన విధంగా మాతృభాషలో కాకుండా ఇంగ్లీష్ మీడియంలో బోధన జరగాలి అని అనడం సమంజసం కాదన్నారు. మాతృ భాషలోనే చిన్న పిల్లలకు బోధన ద్వారానే అవగాహన ఉంటుందన్నారు. మధ్యాహ్న భోజనంలో ప్రధానోపాధ్యాయులను బాధ్యులుగా చేయడం తప్పు అని, ఎండీఎంకు స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు, సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ అనే భావన ఆర్టీఈ 2009కి విరుద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎ.నాగిరెడ్డి, కె.సుధాకర్, సీహెచ్. కళ్యాణ్, కె.మధుసూధన్‌రెడ్డి, ఎ.మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన గుడివాడ సోమయ్య మృతి చెందగా ఆ కుటుంబానికి 50కేజీల బియ్యంను తోటి స్నేహితులు అందజేశారు. గ్రామానికి చెందిన సోమయ్య అకస్మాత్తుగా మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను స్నేహితులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సోమయ్య మృతి చెందడం బాధాకరమని, కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా తాము అండగా ఉంటామని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శివకుమార్, పిల్లి నాగరాజు, వడ్లకొండ రాంబాబు, పెంట సుధాకర్, పెందోట కిషన్‌రావు, వడ్లకొండ యాకాంబ్రం, మేరుగు రాజేశ్‌గౌడ్, తోకల కృష్ణమూర్తి, సింగారం మధులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్‌లు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని దేవరుప్పుల, కామారెడ్డిగూడెం సర్పంచ్‌లు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, చింత రవి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఆదివారం నాడు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పద్మచక్ర అవార్డు అందుకున్న సోమన్న

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** రవీంద్రభారతిలో పద్మచక్ర అవార్డు సినీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా కడవెండి గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి సోమన్న అందుకోవడం జరిగింది. అనంతరం సోమన్న మాట్లాడుతూ పద్మచక్ర అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ రమేష్, ఉద్యమకారుడు యాకన్న, మహేష్, నరసింహ, సైదులు, సందీప్, అనిల్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ వినాశనానికి కెసిఆర్ సర్కార్‌దే బాధ్యత



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మేడిగడ్డ వినాశనానికి కేసీఆర్ సర్కారే బాధ్యతని,అధికారులు,కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతుకూలి కార్మిక సంఘాల నాయకులు సుదర్శన్,వెంకట్,సాయిబాబు,నున్నా నాగేశ్వర్ రావు,సిఐటియు నాయకుడు మధు అన్నారు. ఆదివారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల మేడవరం పంప్ హౌజ్‌లను క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 90 వేల కోట్ల నుండా లక్ష కోట్ల వరకు ప్రజా ధనాన్ని వెచ్చించిన ఈ ప్రాజెక్టులో జరిగిన నష్టం అత్యంత ఆందోళనకరమని అన్నారు.ఇంతటి భారీ వైఫల్యానికి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వమే ప్రాథమిక బాధ్యత వహించాలని స్పష్టం చేసారు.కేవలం కమీషన్లు,ప్రచారం కోసం శాస్త్రీయత లేకుండా పనులు చేయించడం వల్లే నేడు మేడిగడ్డ బ్యారేజీలో 19 నుండి 22 వరకు ఉన్న గేట్ల ప్రాంతం కుంగిపోయిందని మండి పడ్డారు.అధికారులు కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటూ వారి ఆస్తుల జప్తు చేయాలని,ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి నాణ్యత లోపాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైన అధికారులు,కాంట్రాక్టు సంస్థల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.ప్రజాధనాన్ని బూడిదలో పోసిన వారి ఆస్తులను జప్తు చేసి ఆ నిధుల తోనే జరిగిన నష్టాన్ని పూడ్చాలని వారు కోరారు.ప్రస్తుత ప్రభుత్వం కేసిఆర్ పై విమర్శలు చేసేందుకే పరిమితం కాకుండా పూర్తి విచారణ జరిపించాలని కోరారు.

## భవిష్యత్ తరాలకు పోశాలు జీవితం ఆదర్శనీయం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ అంబాల పోశాలు జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని సీపీఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు ఆదివారం అంబాల పోశాలు వర్ధంతి సభ సిపిఎం పార్టీ పసర గ్రామ కమిటీ కార్యదర్శి కదారి నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పోషాలు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఈ సభకు ముఖ్య అతిథిగా సాంబశివ హాజరై మాట్లాడుతూ పోశాలు సిపిఎం పార్టీలో వ్యవసాయ కార్మికుల రైతుల కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించారని అన్నారు తాను నమ్మిన సిద్ధాంతం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు ఎంతోమంది కార్యకర్తలను తయారు చేసి ఎర్ర జెండా కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారని అన్నారు ఈ రోజు దేశంలో ప్రభుత్వాలు పెట్టుబడుదారి భూస్వామ్య పక్షాన కొమ్ముకాస్తూ అమెరికా సామ్రాజ్యవాదుల అడుగుజాడల్లో నడుస్తున్నాయని అన్నారు గ్యాస్ డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటాయని పెట్టుబడిదారులకు రాయితీలుస్తూ పేదలపై భారాలు వేస్తున్నారని మండిపడ్డారు ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే అంబాల పోశాలకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి రాజేశ్వరి కవిత సువర్ణ కృష్ణ సాంబయ్య పురుషోత్తం రెడ్డి ఆదిరెడ్డి బుర్ర శీను స్రవంతి గొర్ల శ్రీను సదానందం ఐలయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/తొర్రూరు :** అంచలంచెలుగా అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణాన్ని అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌తో కలిసి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డుల్లో జరుగుతున్న మురికి కాల్వ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిల సహకారంతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపు రాజు, చీకటి రమేష్, అరుణ్‌కుమార్, రాజు, వెంకన్న, సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వంగర గ్రామంలో పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వంగర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల పరిసరాలు, విద్యాసంస్థల పరిశుభ్రత–పారిశుద్ధ్యం కార్యక్రమం లో భాగంగా ఆదివారం నాడు గ్రామంలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ గ్రామపంచాయతీ పాలకవర్గం కలిసి గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ, గ్రామ పరిశుభ్రత ప్రజల ఆరోగ్యం కాపాడటంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా మరియు ఆరోగ్యవంతంగా ఉంచడంలో వారి సేవలు అమూల్యమని కొనియాడారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పారిశుధ్య కార్మికులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సన్మానితులైన పారిశుధ్య కార్మికులు: సమ్మయ్య, రమేష్, కుమారస్వామి, ఐలమ్మ, రజిత, కల్పన, పూర్ణచందర్, విక్రం ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రమేష్, వార్డ్ సభ్యులు శ్రీరామోజు మొండయ్య, బత్తిని రజిత, మారం సతీష్, కాల్వ అంజలి, ఖండే శారద, మిడిదొడ్డి తిరుపతి, వేముల సాధన, రఘునాకుల మహేష్ రెడ్డి, గజ్జల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించిన లోకటీ నగేష్

**ప్రజాపక్షం/నడికూడ:** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు తాళ్ళ అరుణ సాంబయ్య ముదిరాజ్ దంపతుల కుమారుడు వంశీ వెడ్స్ కీర్తన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన అరే సంక్షేమ సంఘం నడికూడ మండల అధ్యక్షులు లోకటి నగేష్,బిఆర్ఎస్ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్,గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు నారగాని రాకేష్,తాళ్ళ పున్నం ముదిరాజ్,ప్రశాంత్,వెంకటేష్, శ్రీకాంత్,తాళ్ళ రమేష్ ముదిరాజ్,స్వామి,సంపత్, పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ కడియం శ్రీహరి సహకారంతో గ్రామం అభివృద్ధి

**ప్రజాపక్షం/వేలేరు:** స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి,ఎంపి కడియం కావ్య సహాయసహకారాలతోనే లోక్యతండ గ్రామం అభివృద్ధి చెందుతుందని లోక్యతండ గ్రామసర్పంచ్ మురావత్ సాంబయ్య అన్నారు.ఆదివారం వేలేరు మండలంలోని లోక్యతండ గ్రామంలో ఉపాధిహామీ పథకం నిధుల నుండి రూ,05లక్షల మంజూరు చేయడంతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది,అలాగే రూ,12లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని మంజూరు చేయగా భవన నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయని త్వరలోనే నూతన గ్రామపంచాయితీ భవనానికి నిధులు మంజూరు కావడంతో గ్రామపంచాయితీ భవన నిర్మాణం చేపట్టడం జరుగుతోందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ మురావత్ మురావత్ సాంబయ్య,ఉపసర్పంచ్ భూక్య సంగీత,కాంగ్రెస్ పార్టీ మండలసమన్వయ కమిటీ సభ్యుడు మురావత్ లక్ష్మణ్‌నాయక్,మాజీసర్పంచ్ భర్త మురావత్ లింగం,రమేష్,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు గ్రామాలకు ఆయువు పట్టులాంటిది

**ప్రజాపక్షం/వేలేరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక(99)రోజుల కార్యక్రమంలో బాగంగా ఆదివారం వేలేరు మండలంలోని పలుగ్రామాలలో గ్రామ పంచాయితీ సిబ్బందికి ఆయాగ్రామాల సర్పంచ్‌లు,పాలకవర్గం,పంచాయితీ కార్యదర్శులు ఘనంగా శాలువాలతో సన్మానం చేయగా పీచరలో మరిజె అనితనర్సింగారావు,లోక్యతండలో మురావత్ సాంబయ్య,వేలేరులో బిల్ల యాదగిరి ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి మెమెంటోను అందించారు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో గ్రామపంచాయితీ సిబ్బంది సేవలు గ్రామాలకు ఆయువు పట్టులాంటిదని గ్రామాలలో వీరి పాత్రకీలకమైనదని అన్నారు,వీరుఅనునిత్యం గ్రామప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వీరికృషి ప్రశంశనీయమని కొనియాడారు.కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,వార్డుసభ్యులు,గ్రామపంచాయితీ కార్యదర్శులు,గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేద్యం చేయకుండా అడ్డుకుంటుండ్రు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** తాము గ్రామంలో కొనుగోలు చేసిన భూమి 25 గుంటలను సేద్యం చేయనీయకుండా కొందరు అడ్డుకుంటున్నారని పోచన్నపేటకు చెందిన పాముకుంట నర్సింహులు అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఓ రైతు దగ్గర రిజిస్ట్రేషన్ ద్వారా భూమి కొనుగోలు చేశానని, ఆ భూమిని కొందరు సేద్యం చేయకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. ఈ విషయమై రెవెన్యూ, పోలీసులను ఆశ్రయించామని, వారు వచ్చి విచారణ జరిపారన్నారు. తహశీల్దార్, సర్వేయర్, డీఅలు వచ్చి ప్రభుత్వ భూమి కాదని, అది పట్టా భూమి అని తేల్చి చెప్పారని తెలిపారు. ఈ విషయంలో పూర్తి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## సేవే లక్ష్యంగా కృషి చేస్తున్న లయన్స్‌క్లబ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జఫర్‌గడ్ గ్రామ వీధులలో చిరు వ్యాపారం చేసుకునే నిరుపేద వ్యాపారస్తులకు లయన్స్‌క్లబ్ జఫర్‌గడ్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ గొడుగులను పంపిణీ చేశామని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మామిడాల పూర్ణచందర్ అన్నారు. వడదెబ్బ బారిన పడకుండా ఎండాకాలం సందర్భంగా రోడ్డు పక్కన చిరు వ్యాపారులు కంకులు, పండ్లు, చెప్పులు కుట్టుకునేవారు, చేపలు, కూరగాయలు నిత్యం అమ్ముకునే వారు నిల్చునీడ కోసం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, జీఎల్టీ కో ఆర్డినేటర్ రాజు, ఐటి చైర్‌పర్సన్ శ్రీకాంత్, బాధ్యులు రాజు, సేవాపరులు కరీం, రిటైర్డ్ ఉద్యోగులు సోమయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక టిప్పర్ పట్టివేత

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకొని ఠాణాకు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మెదక్ వైపు నుంచి బొడ్మట్ పల్లి వైపు ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ ఇసుక రవాణా చేస్తుందని నమ్మదగిన సమాచారం రావడంతో ఆదివారం ఉదయం సమయంలో సిబ్బందితో కలిసి వెళ్లి పాపన్నపేట గ్రామ శివారులో ఒక టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## అంబేద్కర్ విగ్రహ పునః ప్రతిష్టాపనకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు వెడల్పులో భాగంగా రెండు సంవత్సరాల క్రితం తొలగించిన విగ్రహాన్ని పునః ప్రతిష్టించడం కోసం అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టంకరి లక్ష్మణ్, బండారి లక్ష్మణ్, టంకరి ప్రశాంత్, బండారి మోహన్, రాజు, బండారి తిరుమలి, కొమ్మట సుధాకర్, నాగరాజు, రాకేష్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/బెజ్జంకి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మాధురి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సులోచన,స్టాఫ్ నర్స్ లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ గోపాల్ రెడ్డి, ఏఎన్ఎమ్‌లు అనిత, వాణీ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగాల్సిన ప్రజావాణి తాత్కాలిక వాయిదా

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నేడు కలెక్టరేట్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయంతో పాటు మండల స్థాయిలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా. జిల్లాలో జనాభా గణన2027 విధులలో అధికారులో ఉంటారు కాబట్టి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు జిల్లాలో జనాభా గణన2027 సమర్థంగా నిర్వహించేందుకు వారికి కేటాయించిన విధులలో అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం కలెక్టరేట్ కార్యాలయంతో పాటు మండల స్థాయిలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## టీచర్లు, హెల్పర్ల పోరాటానికి సంపూర్ణ మద్దతు

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీల అమలు కోసం అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు చేస్తున్న పోరాటానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. వారి పక్షాన అసెంబ్లీలో ప్రభుత్వానికి నిలదీస్తామన్నారు. ఆదివారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో తెలంగాణ అంగన్‌వాడి టీచర్లు అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలసి సమస్యలపై వినతి పత్రం అందచేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు.తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడి టీచర్లకు రూ.18వేల కనీస వేతనం ఇస్తామని కాంగ్రెస్ గొప్పలు చెప్పిందని.. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల్లో ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. వారికి కనీస వేతనం,ఉద్యోగ భద్రత ఏమైందని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వంలో అంగన్‌వాడీలకు దేశంలో అత్యధికంగా వేతనాలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అంగన్‌వాడీలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లను ప్రీప్రైమరీ టీచర్లుగా గుర్తించి ప్రీ ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించేలా చూడాలన్నారు.

**ముస్లింలకు తోఫాలు పంపిణీ..**

సిద్దిపేట ఫౌండేషన్ అధినేత సాదత్‌నజీర్ కులమతాలకు అతీతంగా సేవ చేయటం అభినందనీయమని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. నాలో శక్తి ఉన్నంత వరకు సిద్దిపేట ప్రజలకు సేవ చేస్తానన్నారు. కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు షాదీ ముబారక్ పథకంతో లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. విద్యతోనే పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని కెసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా 204 మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో బోదనతో పాటు ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయల చొప్పున ఖర్చుచేసినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల్లో అందరికి నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.ఆనంతరం అమర్‌నాథ్ సేవా సమితి భవన నిర్మాణ బ్రోచర్‌ను మాజీ మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. ఆనంతరం నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంల రేణుక ఎల్లమ్మ దేవాలయం సిద్దయోగం కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదకు...ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం / గజ్వేల్ :** అర్హులైన ప్రతి పేదకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం నిరంతర ప్రక్రియని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని క్యాసారంలో ఇందిరమ్మ గృహాన్ని లబ్ధిదారులతో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గానికి 35 వేల ఇండ్లను మంజూ రు చేయగా, అందులో 80 శాతం మంది లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బిల్లులు చెల్లిస్తుండగా, ఇందులో ఎలాంటి మధ్య ద ళారీలు ఉండరని చెప్పారు. సొంత స్థలం ఉన్న పేదలు నేరుగా సంప్రదిస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ. 2 లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి రూ. 500 బోనస్, పేదలకు రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చే స్తోందని అన్నారు. స్థానిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధికి పెద్దపీట వేస్తుండగా, అన్ని పంచాయతీలకు ప్రభుత్వం నిధులు మంజూరీ చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు నాయిని యాదగిరి, కొండల్ రెడ్డి, మహేష్, గుంటుకు శ్రీనివాస్, నర్సాములు గౌడ్, నేత నాగరాజు, అభిషేక్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/మద్దూరు/ ధూల్మిట్ట :** ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా వారి వైద్యం కోసం అన్ని రకాలుగా భరోసా కల్పిస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. ధూల్మిట్ట మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలు పలు అనారోగ్య సమస్యలతో వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చులు కావడంతో తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని స్థానిక నాయకుల అభ్యర్థనతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌ను సంప్రదించగా, వెంటనే స్పందించిన కిరణ్ గౌడ్ వారి గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డితో మాట్లాడి, సిఎంఆర్‌ఎఫ్ ద్వారా 4లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆదివారం స్థానిక ఉపసర్పంచ్ తుషాలపురం రాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులుఎండి రఫీక్‌తో పాటుగా నాయకులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గంవ్యాప్తంగా ఇప్పటి వరకు సుమారుగా 10కోట్ల రూపాయల విలువైన సిఎంఆర్‌ఎఫ్ మరియు ఎల్‌ఒసి చెక్కులను ఇస్తూ.. అండగా ఉన్నానని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, గొల్లపల్లి పరుశరాములు, గొల్లపల్లి రమేష్, ఎలికట్ట శ్రీనివాస్ గౌడ్, నాచగోని రితేష్, తుషాలపురం బాబు, నవీన్, లిం గం గౌడ్, భూపతి, కంది వంశీ, గోవర్ధన్, ఈశ్వర్, ఆలేటి రాజు, నందనబోయిన బాలయ్య పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ విస్తృత సేవలు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థగా, 200 లకు పైగా దేశాల్లో లయన్స్ క్లబ్ విస్తృత సేవలు అందిస్తున్నట్లు ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ బాబురావు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం జరిగిన సుమాంజలి రీజియన్ కాన్ఫరెన్స్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మెదక్ ఎంపి రఘునందన్ రావు, రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్త, రీజియన్ మహిళా విభాగం అధ్యక్షులు సుమలత గుప్తలతో కలిసి ఆయన మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ సేవలు నేరుగా అందిస్తుండగా, రీజియన్ స్థాయిలో గజ్వేల్ లయన్స్ క్లబ్ అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి లయన్స్ అమర్నాథ్, ప్రకాష్ రావు, విజయలక్ష్మి, నర్సింహ రాజు, సూర్యారావు, పూర్వ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య గుప్త, పరమేశ్వర చారి, దుర్గాప్రసాద్, సత్యానారాయణ, నేతి శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని వేధిస్తున్న కొడుకులపై కేసు

**ప్రజాపక్షం/సిద్దిపేట :** ఆస్తి రాసిచ్చిన తర్వాత కన్నతండ్రిని,తల్లిని పట్టించుకోకుండా వేధిస్తున్న ఇద్దరు కొడుకులపై ఆదివారం చిన్నకోడూర్ పోలీస్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్లితే..మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన కొండి నారాయణ రెడ్డి (94) కి ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమారుడు రాజిరెడ్డి సిద్దిపేటలో వ్యాపారం చేస్తుండగా చిన్న కుమారుడు పరమేశ్వర్ రెడ్డి గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటున్నాడు.తండ్రి తనకున్న 7 ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాడు.వయసు పైబడటంతో తమను చూసుకుంటారని ఆస్తిని అప్పగించగా కొడుకులు మాట మార్చారు.తనను ఒక పాత ఇంట్లో ఉంచి కనీస సౌకర్యాలు కల్పించకుండా సరిగా తిండి కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు.ఎదురు తిరిగి ప్రశ్నిస్తే అసభ్య పదజాలంతో తిడుతూ బెదిరింపులకు గురి చేస్తున్నారని పిర్యాధులో పెర్కొన్నాడు.విషయం తెలుసుకున్న రూరల్ సిఐ శ్రీను ఎస్ఐ చంద్రమోహన్ మానవత్వంతో స్పందించి భాధితుడు పోలీస్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నందున అధికారులే నేరుగా నారాయణ రెడ్డి నివాసానికి వెళ్ళి పిర్యాధును స్వీకరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నిస్సాహయ స్థితిలో ఉన్న వృద్దులను వేధించడం చట్టరీత్యా నేరమని భాధ్యులైన ఇద్దరు కొడుకులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల ప్రత్యేక వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్,నగరం గ్రామంలో మల్టీ పర్పస్ వర్కర్లకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి షుగర్, బీపీ, జ్వరం తదితర పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది. అనంతరం వారికి శానిటేషన్ మెటీరియల్ పీపీఈ కిట్స్, గమ్ బూట్స్,గ్లోవ్స్, సబ్బులు, సర్ఫ్ , కొబ్బరి నూనె, జాకెట్స్ అందించి తువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీ ఓ నరసింహారెడ్డి,సర్పంచులు నాతి అంజమ్మ, లక్ష్మా గౌడ్, అంతంపల్లి సుశీల సురేష్ బాబు, ఉప సర్పంచ్ లు దేవరాజ్, నాజం, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం గౌడ్, దేశెట్టి లింగం, విజయ్, శ్రీనివాస్, వార్డు మెంబర్లు అమృత, రేణుక, మమత పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, మమత, ఏఎన్ఎం, నిర్మలా,ఎంఎల్‌హెచ్‌పి సౌజన్య, ఆశ వర్కర్ లు సంతోష, రేఖ, స్వప్న, వార్డు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఎల్లవ్వ, పోషవ్వ, జమున, ఎల్లయ్య, ప్రవీణ్, నర్సింలు, తులసీరాం, నర్సింలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేం

### సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/రామాయంపేట :** గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని మండలంలోని ఆర్.వెంకటాపూర్ సర్పంచ్ వెంకుగారి ఉమా సంజీవరెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం పారిశుద్ధ్య కార్మికులను పంచాయతి పాలక వర్గం ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కార్మికుల పాత్ర అమోఘం అన్నారు. ఈసందర్భంగా వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనురాధ నరేష్, వార్డు సభ్యులు కెంగర్ల రేవతి, సునీల్, కీసరి నాగరాణి, రాచపల్లి ఎల్లం, పంచాయతి కార్యదర్శి శ్యామలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్ల జిల్లా అధ్యక్షుడి ఎంపిక

**ప్రజాపక్షం/రామాయంపేట:** మెదక్ జిల్లా లైసెన్స్‌డ్ సర్వేయర్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా తాటిపల్లి రాంకీ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నవీన్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌రాథోడ్‌లను సర్వేయర్లు ఎన్నుకున్నట్లు రాంకీ తెలిపారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలోని లైసెన్స్‌డ్ సర్వేయర్ల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వెంకటేష్, రంగారెడ్డి, విజయ్, సతీష్, చిత్తయ్య, అరవింద్, మనోజ్, జగదీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘానికి 50 కుర్చీలు అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి :** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో మత్స్య సహకార సంఘానికి ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 50 కుర్చీలు, కుర్చీలు అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, ఐత రామ్‌చందర్, పెరటి యాదవ రెడ్డి, చందు లక్ష్మణ్, దేశబోయిన ఉపేందర్, పుల్ల ఎల్లగౌడ్, పూల కుమార్, శాస్త్రబోయిన యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ చల్లా శ్రీపాల్‌రెడ్డి

### తల్లిని పరామర్శించిన ఎంఎల్ఎ దొంతి



**ప్రజాపక్షం/నెక్కొండ :** ఇటీవల ప్రమాదవశాత్తు వెన్నుముకకు గాయంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకుడు చల్లా శ్రీపాల్‌రెడ్డి తల్లిని నర్సంపేట నియోజకవర్గ ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న ఆమెను ఆదివారం నెక్కొండ పట్టణంలోని స్వగృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు, నెక్కొండ సర్పంచ్ హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఇదునూరి సాయికృష్ణ, ఆవుల శ్రీ నివాస్, మాదటి శ్రీనివాస్, రాచకొండ రఘు, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, షబ్బీర్, మహ్మద్ అన్వర్, చకొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి, రావుల తిరుపతి రెడ్డి, గట్ల వరుణ్ పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం లోని శివాలయం వీధిలో ఘనంగా పోచమ్మ బోనాలు ఆదివారం గ్రామస్తులు జరుపుకున్నారు. పోచమ్మ తల్లికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్, ధూప దీప నైవేద్యాలతో సమర్పించి పోచమ్మ తల్లికి కోళ్లు ఎదురిచ్చి మొక్కి చల్లంగా చూడు తల్లిని గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం లోని గోరి కొత్తపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళులాంటివని, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గోరి కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం నాగలగాని శంకరయ్య లబ్ధిదారునికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు జనని మండల సమాఖ్య స్వయం(558) సహాయక సంఘాలకు మొత్తం 41,98,85,000 రూపాయల చెక్కును మంజూరు చేశారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం మహిళా గ్రూపులకు కోళ్ల పంపిణీ కూడా చేపట్టారు.. మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే అర్హులైన ప్రతి పేదవాడి కేందర్ం అమ్మాయిలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఆర్‌డిఒ బాలకృష్ణ పి ఆర్‌ఇఇవెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం




**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రము కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వినియోగదారులు హక్కులు సాధించాలి వ్యాపార మార్కెట్‌లో అవినీతి, అక్రమాలను అంతమొందించాలి అనే నినాదాలు ఇస్తూ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ రసీదు ఉన్న ఏ వస్తువుకైనా, సేవకైనా అన్యాయం, అసౌకర్యం జరిగితే ఒక్క పైసా ఖర్చు లేకుండా (5 లక్షల వరకూ) 90 నుండి 150 రోజుల్లో ఖర్చులు వడ్డీతో సహా కన్స్యూమర్ కోర్టు (కమీషన్)లో పొందవచ్చని అన్నారు. వస్తువులలో నకిలీలు, కల్తీలు, ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ఉన్నా, వస్తువులపై గడువు అయిపోయాక అమ్మినా, ఫ్రిజ్ లు, కూలర్లు, ఏసీలు కొని వారంటీ, గ్యారంటీ సమయంలో పాడైతే అమ్మకం దారు పట్టించుకోకున్నా, అట్లే ఆసుపత్రి సేవల్లో, ప్రయాణ సౌకర్యాల్లో బస్సు, రైళ్లు, విమానాల్లో లోపం జరిగినా సినిమా హాల్‌లలో లోపం, విద్యుత్, ఇన్సూరెన్సులలో, ఎక్కడ అన్యాయం జరిగినా మన జిల్లా వినియోగదారుల కోర్టులో కేసు ఆన్‌లైన్‌లో గాని స్వయంగా గాని ఫిర్యాదు చేస్తే 90 నుండి 150 రోజుల్లో మనకు జరిగిన నష్టం, అన్యాయానికి అసలుకు పరిహారం, ఖర్చులు, వడ్డీలు, మనకు మానసిక బాధకు అన్నీ కలిపి మనకు కన్స్యూమర్ కోర్టు (కమీషన్ )ఇప్పిస్తుందని అన్నారు. తర్వాత జిల్లా వినియోగదారుల ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ మరియు స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ఏ వస్తువు కొన్నా సేవలు పొందినా రసీదు తప్పనిసరి తీసుకోవాలని అన్నారు. వినియోగదారుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1915 కు గాని, 1800 11 1915 కూగాని వాట్సప్ 8800001915 కు గాని సలహాలకు, ఫిర్యాదు చేయాలనుకుంటే వాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కన్వీనర్ బోయిన వెంకట స్వామి, వెంకటా చారి, గణేష్, ఫిరోజ్ ఖాన్, కొమురయ్య, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారానికి తరలిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/రాయపర్తి :** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టనున్న ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం హైదరాబాద్ లోని గాంధీభవన్ జరుగగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బయలు దేరే వాహనాలకు కొలనుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు టిఎం కృష్ణమాచార్యులు, మండల మహిళా నాయకురాలుఉ కాంచనపెల్లి వనజారాణి, కౌడగాని ఉమా, మండల పార్టీ నాయకుడు పాల్వంచ కోటేశ్వరరావు, కొలన్‌పల్లి గ్రామ సర్పంచ్ వంగాళా ఎల్లమ్మ, ఉప సర్పంచ్ మునిగాల శ్రీధర్, నాయకులు జక్కుల సారంగం, గజ్జి వెంకన్న, కుమార్ అంజయ్య, బెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** అమెరికా ఇజ్రాయిల్ ఉమ్మడిగా ఇరాన్తో యుద్ధానికి సిద్ధమయ్యే సూచనలు ప్రపంచానికి తెలిసినప్పటికీ మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు అవసరమైన గ్యాస్ చమురు నిలువలను పెంచుకోవడానికి ఎలాంటి కృషి చేయకుండా యుద్ధాన్ని ఆసరాగా చేసుకుని గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపినందుకు నిరసనగా బిసి హక్కుల సాధన సమితి నగర సమితి ఆధ్వర్యంలో వరంగల్ పోచంమైదాన్ రాణి రుద్రమదేవి సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ యుద్ధ సమయంలో దేశంలో 50 రోజులకు సరిపడా మాత్రమే గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిలువలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతుందన్న, ఇందులో కూడా 50 శాతం నిలువలను దేశ సైన్యానికి కేటాయిస్తూ మిగతా 50 శాతం నిల్వలను మొత్తం 140 కోట్ల ప్రజలకు కేటాయించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ డీజిల్ పెట్రోలు నిలువలు తగినంత ఉన్నాయని దేశ ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెబుతున్నప్పటికీ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు ఇప్పటికే చిరు వ్యాపారస్తులు హోటల్లు రెస్టారెంట్లు దాదాపుగా మూసివేస్తున్నట్టు వార్తలందుతున్నాయన్నారు. అదేవిధంగా జోమాటో స్విగ్గీ వర్కర్లు వేలాదిమంది ఉపాధి కోల్పోతున్నారున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి మోడీ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించకుండా ట్రంపుకు తలొగ్గడంతోనే భారత పరిస్థితి దిగజారిందన్నారు. ఇరాన్ పై చేస్తున్న యుద్ధానికి నిరసనగా ట్రంప్ నెతన్యాహు చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, చిందం వెంకన్న, ఏనుగు శైలజ, ఎలిశా, భాస్కర్ ,లింగమ్మ , రేణుక, లక్ష్మీ , స్వరూప సుమలత తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సొంటిరెడ్డి



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన హర్షిణి మహేష్‌ల వివాహా వేడుకకు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నెక్కొండ పట్టణానికి చెందిన కొడారి చిన్న ఐలయ్య, నాగమణి దంపతుల పుత్రిక హర్షినిన వివాహం మహేష్‌తో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్‌రెడ్డి, మాజీ పిఏసిఎల్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడిఙ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల్ మహిపాల్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు షేక్ షబ్బీర్ అలీ, చల్లా రఘోత్తం రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్‌రెడ్డి మిధున వివాహ వేడుకలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** మానుకోట జిల్లా కేసముద్రం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నెక్కొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ కేతిరెడ్డి లక్ష్మి స్వామిరెడ్డిల ఏకైక పుత్రుడు రాజేష్ రెడ్డి మధునల వివాహా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివాహా కార్యక్రమానికి నెక్కొండ పిఏసిఎస్ మాజీ చైర్మన్ మారం రాము, ఎంఆర్‌పిఎస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ఈదునూరి యాకయ్య, నాగారం మాజీ సర్పంచ్ శీలం వెంకన్న, వీరు యాదవ్, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో సాంప్రదాయబద్దంగా జరిగిన ఈ వివాహా వేడుక ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

## గ్రామ పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి



**ప్రజాపక్షం/రాయపర్తి:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో బహుళ ప్రయోజన కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని,వారి సేవలు ఎంతో అభినందనీయమని మండల ప్రత్యేకాధికారి వై శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో 99 రోజుల ప్రజాపాలన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కార్మికులకు ప్రశంసా పత్రాలు, పిపిఈ కిట్ల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ చిర్ర వేణు అధ్యక్షతన జరుగగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి గ్రామాల అభివృద్ధి కోసం పారిశుధ్యం కోసం శ్రమిస్తున్న కార్మికుల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అందులో భాగంగానే వారికి రక్షణ కవచాలుగా నిలిచే పిపిఈ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులకు మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి పెంచాల విజేందర్, గ్రామ ఉప సర్పంచ్ లేతాకుల రత్నాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది గూడెల్లి ఉప్పలయ్య, పడాల సమ్మయ్య, చిర్ర సాయమ్మ, బోనాసి సారయ్య, గాడిపెల్లి బాబు, ఓరుగంటి సోమయ్య, కమ్ము రాజేందర్, ఉల్లెంగల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మండలం బావుసింగ్‌పల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. గామానికి చెందిన బొడ్డు రమ రామయ్య పటేల్ కుమారుడు కార్తీక్ పటేల్ కావ్యల వివాహం ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య తిథిగా హాజరైన మంత్రి సీతక్క నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర



**ప్రజాపక్షం/వాజేడు :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది ముందుంటుందని గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని గుమ్మడిదొడ్డి సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ ఆదివారం అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి సాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, శరత్ గ్రామస్తులు ఉన్నారు.

## కరెంటు పోల్‌కు ఢీకొన్న టిప్పర్ తప్పిన ప్రమాదం



**ప్రజాపక్షం/వాజేడు :** 163వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు మరమ్మతులు చే స్తుండగా వాజేడు మండలం చెరుకూరు గ్రామంలో 33 కె.వి విద్యుత్ పోల్ కు ఆదివారం టిప్పర్ ఢీ కొనడంతో పోల్ పూర్తిగా విరగ డంతో పెద్ద ప్రమాదమే తప్పింది. విద్యుత్ పోల్‌కు లారీ ఢీకొనడం వల్ల విద్యుత్ లైన్లు దెబ్బ తిన్నాయి. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపిచ్చుకున్నారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం లారీ వల్ల వేగంగా వచ్చి విద్యుత్ పోలుకు ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. విద్యుత్ పోల్ విరగడంతో ధర్మారం సబ్‌స్టేషన్ పరిధిలోని ఉన్న గ్రామాలకు సరిపోరా నిలిపివేశారు. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ సంఘటన స్థలానికి చేరుకొని మరమ్మతులు వేగంగా కొనసాగించి విద్యుత్ సరఫరా చేశారు.

## పార్టీ బలోపేతం బూత్ స్థాయి కార్యకర్తలతోనే సాధ్యం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బిజెపి పార్టీ బలోపేతం కావాలంటే అది బూత్ స్థాయి కార్యకర్తలతోనే సాధ్యమని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా శివనగర్ మండలంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా శివనగర్ మండల కార్యశాల నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ బలానికి ప్రధాన ఆధారం బూత్ స్థాయి కార్యకర్తలేనని తెలిపారు. ప్రతి బూత్‌ను పటిష్టంగా నిర్మించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లే బాధ్యత బూత్ స్థాయి నాయకులదేనని ఆయన పేర్కొన్నారు. రాబోయే కార్పొరేసన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుండే బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి బిజెపిని మరింత బలంగా నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కందిమల్ల మహేష్, మండల అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు కనుకుంట్ల రంజిత్, శ్యాంసుందర్, వెంకటేష్, కూచన క్రాంతి, వైట్ల గణేష్, తమ్మిశెట్టి కాంత్రి, నవీన్, శ్రీనివాస్, ఉషా, బండి సుజాత, పార్టీ నాయకులు, మండల పదాధికారులు, బూత్ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు, గ్రీన్ ల్యాండ్ స్థలాలు కాపాడాలి




**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రభుత్వ భూములు, గ్రీన్ ల్యాండ్ స్థలాలు కాపాడాలని, పేదలు గుడిసెలు వేసుకుంటే కనీస సౌకర్యాలు అధికారులు కల్పించలేదని, తక్షణమే కనసీ సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి, 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలుకుపడిన(పెద్దలు) ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ముడుపులు ఇచ్చి ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకోండి కబ్జా దారులకు రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారుల సలహాలు ఇవ్వడం ఏమిటని, పిఓటి చట్టాన్ని విస్మరిస్తూ అవినీతికి పాల్పడుతున్న అధికారులు, గ్రీన్ ల్యాండ్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఆధారాలతో సహ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామన్నారు. నర్సంపేట పట్టణం లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తుంటే ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నరన్నారు. ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకుంటే అనేక సంవత్సరాల నుండి కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితులు కూడా లేవు దోమలు, పాములు, మంచినీటి సౌకర్యాలు, కరెంట్ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అదే పెద్దలు పలుకుపడిన, డబ్బున్న వ్యక్తులు ప్రభుత్వ భూమిలో అంతస్తులమీద అంతస్తులు కడుతుంటే, వారి దగ్గర ముడుపులు తీసుకొని అనుమతులు లేవని చెప్తూనే వారి అక్రమ నిర్మాణాలకు లోపాయికారంగా సహకారం చేస్తున్నారన్నారు. గ్రీన్ ల్యాండ్ స్థలాలను కొంత మంది అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసుకొని కొనుగోలు అమ్మకాలకు పాల్పడుతున్నారని వారి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి పిర్యాదు చేసి, గ్రీన్‌ల్యాండ్ స్థలాలు కాపాడతామన్నారు. పట్టణంలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ తో పాటు సిసిఎల్ లో పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బెంబేలి మలహాల్ రావు, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఇప్ప సతీశ్, వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు, అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని మైలారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మరియు అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్తన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన నివాస సౌకర్యాలు, చిన్నారుల సంరక్షణ, పోషణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అంగన్‌వాడీ భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు మరియు గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఈఈ వెంకటేశ్వరలు, గ్రామ



సర్పంచ్ భూక్య సమ్మయ్య, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజులలో భాగంగా 10 వ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆద్వర్యంలో



ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్, వార్డు సభ్యులు పానెం సంతోష్, మహేష్, రాకేష్, రహీమ బేగం, రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి, మెడికల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండల కేంద్రంలో నూతనంగా శ్రీ శివ రామాంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఎస్‌డిఎఫ్ నిధుల నుంచి 28.50లక్షల నిధులను మాంజూరు చేశారు.ఈ సందర్భంగా నూతన శ్రీ శివ రామాంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి శిలా ఫలకం అవిష్కరణ శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల సౌకర్యర్థం దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మిక వాతవరణం మరింత బలపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,సర్పంచ్ మాట్ల శ్రీనివాస్,తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి, వైనాల రవిందర్, తోట గట్టయ్య,కత్తి సంపత్ గౌడ్, దాసారపు సదానందం, సతీష్‌రావు, రమేష్, కుమారస్వామి, దేవాలయాల కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## కాన్సీరాం జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సంగీ రవివర్మ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సీరాం జయంతి వేడుకలును ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో మాన్యశ్రీ కాన్సీరాం జయంతి వేడుకలలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర అరకొండ రాజయ్య, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రాజకొంరయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాంచందర్ పాల్గోన్నారు.

## గ్రామానికి అభివృద్ధి చేయడమే లక్ష్యం

**ప్రజాపక్షం /చెన్నారావుపేట:** గ్రామానికి అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడా సంధ్యా మహేందర్ అన్నారు. ఆదివారం ప్రజాపక్షం పత్రికలో వచ్చిన ముదురుతున్న జిపి పాలకవర్గల గోల కథనానికి స్పందించారు. రానున్న రోజులలో గ్రామానికి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. జి పి పాలకవర్గ సభ్యులతో కలిసిమెలిసి ఉండి ప్రజలకు సేవలు చేయడమే తమ భాగ్యమని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే బాధ్యత అని అన్నారు. జిపి పాలకవర్గ సభ్యులతో అందరితో కలిసి పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా పెండ్లి రాజేందర్, పెంతాల రాజు లు ఉన్నారు.

## గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని కుదురుపల్లి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పంచాయితీ పారిశుద్య కార్మికులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం పారిశుద్య కిట్లు అందజేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ చల్ల సమ్మి రెడ్డి మాట్లాడుతూ ప్రజాపలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్య కార్మికులు గ్రామ పరిసరాల పరిశుభ్రతను కాపాడడంలో నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని గ్రామ ప్రజల ఆరోగ్యం ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మారవేన రాజయ్య,మాదరి మధు, గోగుల మాధవి, ప్రవీణ్ కార్మికులు పాల్గొన్నారు.